పత్రికాప్రకటన కాకినాడ, 5.7.2018

2022 నాటికి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి పక్కా గృహం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు.

గురువారం ఉదయం జిల్లాలో 2వ విడత ఎన్‌టిఆర్ సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప శిలాఫలక ఆవిష్కరణతో లాంఛనంగా ప్రారంభించి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వేట్లపాలెం గ్రామంలో ఎన్‌టిఆర్ రూరల్ పథకం క్రింద ఇళ్లు నిర్మించుకున్న 120 మంది లబ్దిదారుల గృహాలను ఆయన ప్రారంభించి,నూతన గృహాల ముంగిట వనం-మనం కార్యక్రమం క్రింద ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వేట్లపాలెం, కన్నయ్యకాలనీలోని శ్రీ బేతాళస్వామి ఎన్‌టిఆర్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి చినరాజప్ప ప్రసంగిస్తూ ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇళ్లు నిర్మించి గుడిసెలు లేని రాష్ట్రం సాధించాలన్న స్వర్గీయ ఎన్‌టిఆర్ మహదాశయాన్ని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సాకారం చేస్తున్నారన్నారు. ఎన్‌టిఆర్ గృహనిర్మాణ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 19 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇప్పటికే 2 విడతలుగా లబ్దిదారులతో గృహప్రవేశాలు చేయించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2వ విడత ఎన్‌టిఆర్ సామూహిక గృహప్రవేశ కార్యక్రమం క్రింద రాష్ట్రంలో 3 లక్షల నూతన గృహాలు ప్రారంభమౌతుండగా, అత్యధిక సంఖ్యలో తూర్పుగోదావరి జిల్లాలో 37,207 గృహాలు ప్రారంభమైయ్యాయన్నారు. ఇందులో భాగంగా పెద్దాపురం నియోజక వర్గంలో 20 కోట్ల 61 లక్షల నిధులతో 1374 గృహాలు నిర్మించడం జరిగిందని, వివిధదశల నిర్మాణంలో ఉన్న మిగిలిన గృహాల త్వరలోనే పూర్తి కానున్నాయన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో తన నియోజక వర్గంలో అ వేట్లపాలెం గ్రామం అన్నిటా ముందు నిలుస్తోందని, అందకే గ్రామం పట్ల తనకు ప్రత్యేక అభిమానమని తెలిపారు. 10 కోట్ల నిధులతో గ్రామంలోని రోడ్లన్నిటీని అభివృద్ధి చేశామని, రోడ్ల వెంట చెట్లు నాటి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అలాగే గ్రామాన్ని పరిశుభ్రంగాను, ఆరోగ్యవంతంగాను ఉంచుకోవాలని ప్రజలను కోరారు. ఏపిఐఐసికి కేటాయించిన 10 ఎకరాల స్థలం తిరిగి వెనకకు తీసుకుని గ్రామంలోని ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు కేటాయిస్తామని, తద్వారా మరో వెయ్యిమందికి లబ్ది చేకూరతుందని తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ 2వ విడత ఎన్‌టిఆర్ గృహప్రవేశాల కార్యక్రమలో అత్యధిక గృహాలను ప్రారంభిస్తూ తూర్పు గోదావరి జిల్లా రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలవడం ముదావహమన్నారు. వేట్లపాలెం గ్రామం అన్ని అంశాల్లోను ఆదర్శంగా నిలుస్తోందని, అతితక్కవ స్థలంలో అందమైన, సౌకర్యవంతంగా ఇళ్లు నిర్మించుకున్న లబ్దిదారులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామం సమస్యలకు సంబంధించిన ఫైళ్లన్నిటినీ వెంటనే క్లియర్ చేస్తున్నామని తెలిపారు.

అనంతరం గ్రామంలో 7.50 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన ఫిష్ మార్కెట్‌ను ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు.

ఈ కార్యక్రమాల్లో పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, సామర్లకోట యంపిపి ఎ.సత్తిబాబు, జడ్‌పిటిసి జి.విజయలక్ష్మి, ఏఎంసి చైర్మన్ పి.శ్రీనివాస ఆచార్యులు, గ్రామ ఉపసర్పంచ్ వల్లూరి శ్రీనివాస్, సామర్లకోట హెచ్‌డిఎస్ ఛైర్మన్ ఎ.కుమారస్వామి, హౌసింగ్ పిడి జి.వీరేశ్వరప్రసాద్, కాకినాడ ఆర్‌డిఓ ఎల్.రఘుబాబు, ఎంపిడిఓలు వసంత మాధురి,స్వప్న తహశిల్దారు శివకుమార్, హౌసింగ్ డిఈ వై.శ్రీనివాసు, ఏఈలు ఎన్ఎస్ చౌదరి, టిఎల్.శ్రీనివాసరావు, వేణుగోపాలరావు, జి.రామకృష్ణ, తోటకూర శ్రీను, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)